2014 డిసెంబర్ 30

## మధురమైన బాబాతో ఒక లక్కీ సితార యొక్క ఆత్మిక సంభాషణ

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను. నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను ఒక లక్కీ సితారను. భగవంతుడు స్వయంగా నా యొక్క గుణగానం చేస్తాడు. నేను ఈ సంపూర్ణ విశ్వాన్ని ప్రకాశింప చేయడానికి ఒక ప్రకాశించే ధ్రువ నక్షత్రంగా తయారయ్యాను.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

బాబా మీ సాన్నిధ్యంలో అతీంద్రియ సుఖం యొక్క అనుభూతిని పొందుతున్నాను. మీ సాంగత్యంలో మెరుస్తున్న నక్షత్రమైన నా యొక్క ప్రకాశం ఇంకా పెరుగుతూ ఉంది మరియు నేను ఒక లక్కీ సితారగా తయారవుతున్నాను.

### ఆత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

లక్కీ సితారగా తయారయ్యే సంతోషం అనుభవం చేసుకోవడం ద్వారా నీ యొక్క అన్ని దు:ఖాలు దూరమౌతున్నాయి. అమృత వేళ నిన్ను నీవు, నీ హృదయ దర్పణంలో చూసుకో. ఈ సమయంలో, నీ ప్రకాశిస్తున్న భాగ్యం మరియు భవిష్యత్ ఉన్నతస్థితిని అనేక సార్లు ఆ అద్దంలో చూసుకో.

## ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

## బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

నీ స్వచ్ఛమైన హృదయంతో చేసే సేవ యొక్క ప్రకాశం, పరమాత్మ ప్రేమతో అతి ఉజ్వలంగా అవుతుంది. ఈ పవిత్రత ద్వారా నీవు కర్మల ఆకర్షణ నుంచి మరియు బంధనాలకు అతీతంగా వెళుతున్నావు. ఈ విశ్వం యొక్క స్టేజ్ మీద చమత్కారం చేస్తున్నావు.

## బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని, బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపము లో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో, ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ ఆత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

## నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. నేను మానసికంగా కాని, భౌతింగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించు కుంటున్నాను. నేను ఎవరిలోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.